A1TV NEWS

APTEL 2023/16425

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక



విలేకరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము. జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)

సెల్: 8121133006
9494220260

ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక



సంచిక :01 సంపుటి : 144 బుధవారం 20 డిసెంబర్ 2023 పేజీలు 4. వేల :4 /


# వైసీపీలో సీట్ల లొల్లి..

## ఎమ్మెల్యేలకు టెన్షన్ టెన్షన్...

ఆంధ్ర ప్రగతి తాడేపల్లి డిసెంబర్ 19: పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలతో సీఎం జగన్? భేటీ అయ్యారు. సీఎంను కలిసిన వారిలో మంత్రులు విశ్వరూప్, గుమ్మనూరు జయరామ్, రాజోలు ఎమ్మెల్యే రాపాక వరప్రసాద్, గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, పి.గన్నవరం ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు తదితరులు ఉన్నారు.ఆయా నియోజకవర్గాల్లో వారి వారి సీట్ల మార్పు, సీట్ల కేటాయింపుపై వారితో జగన్ చర్చించినట్లు వార్తలు వినిపిస్తున్నాయి. రాబోయే సార్వత్రిక ఎన్నికల కోసం వైసీపీ సిద్ధమవుతుంది. అందుకోసం ప్రభుత్వంపై వ్యతిరేకత, మంత్రులు, ఎమ్మెల్యేలు తదితర నేతల మార్పుపై వైసీపీ అధిష్ఠానం దృష్టి పెట్టింది. ఈ నేపథ్యంలో వైసీపీ పెద్దల నుంచి ఫోన్ వచ్చిందంటే మంత్రులు, ఎమ్మెల్యేలు భయపడే పరిస్థితులు నెలకొన్నాయి. తాజాగా కొందరు మంత్రులు, ఎమ్మెల్యేలతో సీఎం జగన్ భేటీ అయ్యారు. ఈ సమావేశంలో తమకు స్థానచలనం ఉంటుందో ? లేక స్థానమే లేకుండా పోతుందో ? అన్న అంశంపై, సీఎం జగన్ ఆయా మంత్రులు, ఎమ్మెల్యేలకు స్పష్టత ఇచ్చే ప్రయత్నాలు చేస్తున్నారు. తాజాగా ఇద్దరు మంత్రులు, ముగ్గురు ఎమ్మెల్యేలకు సీఎం జగన్ నుంచి పిలుపు రావడం, వారితో సీఎం జగన్ చర్చలు జరపడం ఉత్కంఠ రేకెత్తిస్తోంది.

అంతన్నాడు, ఇంతన్నాడు - తీరా చూస్తే నమ్ముకున్నోళ్లను నట్టేట ముంచుతున్నాడు.

వచ్చే ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల జాబితా ఖరారుపై సీఎం జగన్ కసరత్తు కొనసాగుతోంది. పలు నియోజకవర్గాల్లో వైసీపీ అభ్యర్థులను మార్చాలని సీఎం జగన్ నిర్ణయం తీసుకున్నారు. ఈ నేపథ్యంలో ఇప్పటికే 11 నియోజకవర్గాల్లో నియోజకవర్గ ఇన్?చార్జీలను మార్చారు. వారికే వచ్చే ఎన్నికల్లో సీటు ఇస్తున్నట్లు అభ్యర్థులకు స్పష్టం చేశారు. మరి కొన్ని నియోజకవర్గాల్లోనూ ఇన్ చార్జీల మార్పుపై చర్చలు జరుపుతున్నారు. ఇవాళ మరికొందరు మంత్రులు, ప్రజా ప్రతినిధులకు సీఎంఓ నుంచి పిలుపు వచ్చింది. తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయానికి వచ్చిన మంత్రులు విశ్వరూప్, గుమ్మనూరు జయరాం సీఎంను



కలిశారు. తూర్పుగోదావరి జిల్లాలోని రాజోలు ఎమ్మెల్యే రాపాక వరప్రసాద్, పి.గన్నవరం ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు, విశాఖ జిల్లా గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి సీఎంతో భేటీ అయ్యారు. వచ్చే ఎన్నికల్లో పోటీ చేసే స్థానాల మార్పులపై వీరితో సీఎం జగన్ చర్చించినట్లు తెలుస్తోంది. నేతల అభిప్రాయాలు తెలుసుకుని ఇన్?చార్జీలను ఖరారు చేస్తున్నారు. పోటీ చేసే స్థానాల విషయమై స్పష్టత ఇస్తున్నారు. వీరితో పాటు పలువురు ఎమ్మెల్యేలు క్యాంపు కార్యాలయానికి వచ్చి పార్టీ ముఖ్య నేతలతో సమావేశమయ్యారు. తమ సీటు విషయమై చర్చించారు.

ఇక గుంటూరు జిల్లా పొన్నూరు ఎమ్మెల్యే కిలారు రోశయ్య, పశ్చిమ గోదావరి జిల్లా నరసాపురం ఎమ్మెల్యే, విప్ ప్రసాదరాజు, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే, మంత్రి ఉషశ్రీ చరణ్, కడప జిల్లా మైదుకూరు ఎమ్మెల్యే రఘురామరెడ్డి, కైకలూరు ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు, మదనపల్లి ఎమ్మెల్యే నవాజ్ బాష, మంత్రి శంకరనారాయణ సీఎంవోకు వచ్చి పార్టీ ముఖ్య నేతలతో మంతనాలు జరిపారు. కొంతమందికి సీటు ఇవ్వడం కుదరదని, అధికారంలోకి వచ్చాక ప్రత్యామ్నాయం చూస్తామని చెప్పినట్లు తెలిసింది.నిన్న ఉభయగోదావరి జిల్లాల నేతలతో చర్చించిన సీఎం ఇవాళ మరి కొంత మంది నేతలు, ఆశావహులతోనూ చర్చించారు. రెండు రోజుల్లో పలు నియోజకవర్గాల్లో ఇన్?చార్జీలను ఖరారు చేసి ప్రకటించే అవకాశాలున్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

# అందరి దృష్టి యువ గళం సభ పైనే.

ఆంధ్ర ప్రగతి విజయనగరం డిసెంబర్ 19: ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికలకు గడువు సమీపిస్తున్నకొద్దీ రాజకీయ పార్టీలన్నీ కీలక అంశాలపై దృష్టి పెట్టాయి. అభ్యర్థుల ఎంపిక, మేనిఫెస్టో విడుదల పై కసరత్తు వేగవంతం చేశాయి.ఇప్పటికే తెలుగుదేశం-జనసేన పొత్తులో ఉండటంతో రెండు పార్టీలు ఎలా ముందుకెళ్లనున్నాయనే దానిపై అందరిలో ఉత్కంఠ నెలకొంది. రెండు పార్టీల మధ్య పొత్తు కుదిరి నెలలు గడుస్తున్నప్పటికీ ఉమ్మడి కార్యాచరణ విషయంలో సరైన స్పష్టత రావడం లేదు. ఇప్పటివరకూ పలు మార్లు చంద్రబాబు-పవన్ కళ్యాణ్ భేటీ జరిగింది, రాజమండ్రి సెంట్రల్ జైల్‌లో చంద్రబాబును కలిసిన తర్వాత పవన్ పొత్తు ప్రకటన చేశారు.

ఆ తర్వాత లోకేష్‌తో కలిసి రెండు పార్టీల మధ్య గ్యాప్ లేకుండా ముందుకెళ్లేలా ఉమ్మడి సమన్వయ కమిటీని నియమించారు. రాష్ట్ర స్థాయిలో జేఏసీతో పాటు నియోజకవర్గ, మండల స్థాయిలో సమన్వయ సమావేశాలు జరిగాయి. ఈ సమావేశాల ద్వారా రెండు పార్టీల నాయకుల మధ్య సమన్వయం కుదిరింది. అయితే ప్రజా సమస్యలపై పోరాటాల కోసం జేఏసీ ఇచ్చిన పిలుపు మేరకు రెండు పార్టీలు ముందుకెళ్తున్నాయి. రాష్ట్ర స్థాయిలో ప్రభుత్వంపై ఎలాంటి కార్యక్రమాలకు పిలుపునివ్వకపోయినప్పటికీ స్థానికంగా జరిగే కార్యక్రమాల్లో ఇరు పార్టీల నాయకులు కలిసి పాల్గొంటున్నారు.

మొత్తంగా క్షేత్రస్థాయిలో రెండు పార్టీల మధ్య అవగాహన కుదిరింది. మరోవైపు పొత్తుల ప్రకటన తర్వాత చంద్రబాబు-పవన్ కలిసి ఇంతవరకూ ఒకే వేదికపైకి రాలేదు. ఇరువురు నేతలు పలుమార్లు సమావేశమైనప్పటికీ అంతర్గతంగా చర్చించుకున్నారే తప్ప బహిరంగంగా ఎలాంటి ప్రకటనలు చేయలేదు. మీడియా ముందుకు కూడా రాలేదు, అయితే మొదటి సారి బుధవారం ఒకే వేదికపైకి వస్తున్నారు రెండు పార్టీల అధినేతలు. లోకేష్ యువగళం పాదయాత్ర ముగింపు బహిరంగ సభా వేదికపై చంద్రబాబుతో పాటు పవన్ కళ్యాణ్ కూడా హాజరవుతున్నారు. ఇదే వేదిక నుంచి ఎన్నికల శంఖారావం పూరించేలా ఇరు నేతలు ముందుకెళు _న్నట్లు సమాచారం.

నారా లోకేష్ యువగళం పాదయాత్ర సోమవారంతో ముగిసింది. బుధవారం విజయనగరం జిల్లాలోని భోగాపురం ఎయిర్ పోర్ట్ సమీపంలోని పోలిపల్లిలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తుంది టీడీపీ. ఈ సభకు చంద్రబాబుతో పాటు పవన్ కళ్యాణ్, నందమూరి బాలకృష్ణ, పార్టీ ముఖ్యనేతలు కూడా హాజరవుతున్నారు. మొదటిసారి చంద్రబాబు-పవన్ లు ఒకే వేదికపైకి వస్తుండటం రాజకీయంగా చర్చకు దారి తీసింది. ఇక్కడి నుంచే ఎన్నికల శంఖారావం పూరిస్తున్నారు కాబట్టి ఈ ఇద్దరు నేతలు ఏం చెబుతారనే చర్చ జరుగుతోంది. పొత్తుల విషయంపై వస్తున్న ఆరోపణలపై ఏం చెబుతారనేది ఆసక్తికరంగా మారింది.

ఇక టీడీపీ-జనసేన పొత్తును ప్రజలు హర్షించడం లేదని అధికార వైఎస్సార్ సీపీ ఆరోపిస్తోంది. సీట్ల విషయంలో ఎలాంటి సందేశం కేడర్ కు ఇస్తారని కూడా రాజకీయంగా హాట్ టాపిక్ గా మారింది.. ఇక బీజేపీతో పొత్తు విషయంలోనూ ఎలాంటి స్పష్టత లేదు, ఓవైపు పవన్ కళ్యాణ్ ఎన్డీయేలో ఉన్నానని చెబుతున్నారు, మరోవైపు టీడీపీతో పొత్తులో కూడా ఉన్నారు. ఈ అంశంపై పవన్ స్పష్టత ఇస్తారా%‍%? ఇవేమీ లేకుండా కేవలం పాదయాత్ర, ప్రభుత్వ వైఫల్యాలపై మాత్రమే మాట్లాడతారా%‍%? ఇప్పుడీ అంశాలు హాట్ టాపిక్‌గా మారాయి.

రాష్ట్రంలో ఎన్నికలకు మరో మూడునెలలు మాత్రమే గడువు ఉంది. ఇప్పటికీ ఇద్దరు నేతలు కలిపి ఎలాంటి కార్యక్రమాలు చేపట్టలేదు, మరి భవిష్యత్ కార్యాచరణపై కూడా ఈ వేదికపై నుంచి స్పష్టత ఇస్తారా అని రెండు పార్టీల కార్యకర్తలు ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు. వైసీపీ విముక్త ఆంధ్రప్రదేశ్ దిశగా రెండు పార్టీలు కలిసి పనిచేస్తాయని రెండు రోజుల క్రితం జనసేన పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ ప్రకటించారు. దానికి తగ్గట్లుగానే భవిష్యత్ కార్యాచరణపై చంద్రబాబు-పవన్ కళ్యాణ్ సుదీర్ఘంగా చర్చించారని చెప్పారు. తాజా పరిణామాలతో టీడీపీ-జనసేన ఉమ్మడి కార్యాచరణను లోకేష్ పాదయాత్ర ముగింపు సభ వేదికగా ప్రకటించే అవకాశాలున్నాయని టీడీపీ వర్గాలు చెబుతున్నాయి.




# నేను జగనన్న సైనికురాలిని.

# టిక్కెట్ ఇవ్వకున్నా జగన్ వెంటే

చిత్తూరు జిల్లా నగిరిలో ఎవరికి సీటు ఇచ్చినా జగనన్న సైనికురాలుగా పని చేస్తానని ఏపీ టూరిజం శాఖ మంత్రి ఆర్కే రోజా ప్రకటించారు. మంగళవారం ( డిసెంబర్?19) వీఐపీ విరామ సమయంలో తిరుమల శ్రీవారిని దర్శించుకున్న ఆమె ఆలయం వెలుపల మీడియాతో మాట్లాడారు.

రోజాకి సీటు లేదని ప్రచారం చేసినంత మాత్రాన ఎవరూ భయపడరని రోజా అన్నారు. నగిరిలో రోజాకు సీటు ఇవ్వకపోతే అక్కడ వైసీపీతరపున ఎవరు నిలబడతారని ప్రశ్నించారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ మాదిరిగా రెండు ప్రాంతాల్లో నిలబడి సర్వేలు చేయించుకునే దాన్ని కాదని రోజా అన్నారు. గడపగడపకి తిరుగుతూ సేవ చేస్తున్న వారికి, పార్టీకి పనిచేసిన వారికి కచ్చితంగా జగనన్న సీటు కేటాయిస్తారని రోజా చెప్పారు.ప్రభుత్వ కార్యక్రమాల్లో ముందంజలో ఉండే ఎమ్మెల్యేల్లో నేనూ ఒకరిని. నేను వైఎస్ జగన్‌కు సైనికురాలిని. ఆయన కోసం ప్రాణత్యాగం చేయడానికి కూడా సిద్ధంగా ఉన్నాను. వైఎస్ జగన్ నాకు టిక్కెట్ నిరాకరించినా ఆయన వెంటే ఉంటాను, ముఖ్యమంత్రి నిర్దేశించిన వై నాట్ 175 లక్ష్యాన్ని చేరుకోవడంలో భాగస్వామ్యమవుతాను అని రోజా అన్నారు. వచ్చే ఎన్నికల్లో పోటీ చేస్తానని, అయితే ముఖ్యమంత్రి సూచనలకు కట్టుబడి ఉంటానని



రోజా చెప్పారు. వైఎస్ జగన్‌ను మరోసారి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఆశీర్వదించాలని శ్రీవేంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు చేశానని ఆమె తెలిపారు. రాష్ట్రంలోని 175 అసెంబ్లీ నియోజక వర్గాల్లో పోటీ చేసేందుకు ప్రతిపక్ష పార్టీలకు అభ్యర్థులు లేరని రోజా మండిపడ్డారు

# వైఎస్ జగన్‌కు కేంద్రం గుడ్ న్యూస్

## -ఎన్నికల వేళ భారీ ఊరట ..

ఏపీలో వచ్చే ఏడాది ఎన్నికలకు సిద్ధమవుతున్న వైసీపీ ప్రభుత్వానికి కేంద్రం ఇవాళ గుడ్ న్యూస్ చెప్పింది. ఇప్పటికే ఆర్థిక ఇబ్బందులతో సతమతం అవుతూనే భారీ ఎత్తున సంక్షేమ పథకాల్ని అమలు చేస్తున్న జగన్ సర్కార్ కు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈ శుభవార్త అందించారు.ఏపీతో పాటు మరో ఆరు రాష్ట్రాలకు వర్తింపచేసేలా ఓ కీలక అనుమతి మంజూరు చేస్తున్నట్లు కేంద్ర ఆర్థికమంత్రి తెలిపారు.విద్యుత్ రంగంలో ఏపీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంస్కరణలకు ప్రతిఫలంగా రాష్ట్ర ప్రభుత్వం జీడీపీలో అదనంగా మరో 0.5 శాతం రుణాలు సేకరించుకునేందుకు వీలుగా అనుమతి ఇస్తున్నట్లు కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ఇవాళ వెల్లడించారు. 15వ ఆర్థిక సంఘం సిఫార్సుల మేరకు ఏపీకి ఈ అనుమతి మంజూరు చేస్తున్నట్లు ఆర్థికమంత్రి తెలిపారు. ఏపీతో పాటు అసోం, కేరళ, రాజస్తాన్, సిక్కిం, బెంగాల్ కు కూడా ఈ మేరకు అనుమతులు ఇస్తున్నట్లు నిర్మలమ్మ పేర్కొన్నారు.దేశంలో కేంద్రం సూచించిన విధంగా విద్యుత్ సంస్కరణలు అమలు చేస్తే సాధారణంగా రాష్ట్ జీడీపీలో 3 శాతం మేర అప్పులు తీసుకునేందుకు ఉన్న వెసులుబాటుకు అదనంగా మరో 0.5 శాతం అదనపు రుణాలు తీసుకునే వీలు కల్పిస్తున్నారు. గతంలోనూ కరోనా సమయంలో రాష్ట్రాలకు కేంద్రం ఈ వెసులుబాటు ఇచ్చింది. కేంద్రం ఇచ్చిన తాజా వెసులుబాటు ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు జీఎస్డీపీలో 3.5 శాతం మేర అప్పులు చేసుకునేందుకు వీలు కలుగుతోంది.గతంలో కరోనా సమయంలో 2021-22లో కేంద్రం మొత్తం 12 రాష్ట్రాలకు ఈ వెసులుబాటు కల్పించింది. అప్పట్లో ఏపీతో పాటు 12 రాష్ట్రాలు ఈ వెసులుబాటును వాడుకున్నాయి. అప్పట్లో రాష్ట్ర ప్రభుత్వం అదనంగా రూ.3716 కోట్ల రుణాలు తీసుకుంది. ఇప్పుడు మరోసారి కేంద్రం ఇచ్చిన ఆఫర్ తో రూ.5858 కోట్ల రుణం తీసుకోబోతోంది. కేంద్ర విద్యుత్ మంత్రిత్వశాఖ సిఫార్సుతో రాష్ట్రాలకు ఈ మేరకు వెసులుబాటు ఇస్తున్నట్లు ఎక్స్ లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడించారు.



# అంగన్వాడి అక్క చెల్లెమ్మల సమస్యలు పరిష్కరించలేని చేతకాని దద్దమ్మ ప్రభుత్వం.

**-జీతాలు 26వేల రూపాయలు తక్షణమే పెంచాలి. -న్యాయమైన డిమాండ్లు ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి.**

**-అంగన్వాడి వర్కర్స్ మరియు ఆశ వర్కర్ల సమ్మెకు కు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 19:
ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అంగన్వాడి ఆశ వర్కర్ల సమస్యలను వారికి ఉద్యమాన్ని చూస్తూ కళ్ళు ఉండి కళ్ళు లేని కబోదు లాగా ఉండడం విడ్డూరంగా ఉందని కాంగ్రెస్ నంద్యాల పార్లమెంట్ జిల్లా డిసిసి అధ్యక్షులు లక్ష్మీ నరసింహ యాదవ్ అన్నారు. మంగళవారం నంద్యాల చెక్పోస్ట్ సమీపంలో దామోదర్ సంజీవయ్య భవనంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల సమావేశంలో లక్ష్మీ నరసింహ యాదవ్ మాట్లాడుతూ అంగన్వాడి అక్క చెల్లెలు ఆశా వర్కర్లు వారి యొక్క సమస్యల పరిష్కారం కోసం ఆరు రోజుల నుంచి సమ్మె చేస్తున్నప్పటికీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చూస్తూ చూడనట్టు వ్యవహరించడం కళ్ళు ఉండి కళ్ళు లేని కబోదుల ముఖ్యమంత్రి వ్యవహారం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.ఎన్నికల కంటే ముందు తెలంగాణ కంటే ?1000 ఎక్కువ జీతం అంగన్వాడి వర్కర్స్ కి ఇస్తానని చెప్పి మాట ఇచ్చి మర్చిపోవడం కాదా అని ప్రశ్నించారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు గ్రాట్యూటీ అమలు చేయాలి. 26వేల రూపాయలు వేతనం చెల్లించాలి 10 లక్షలు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలి రిటైర్డ్ అయిన తర్వాత రిటైర్మెంట్ బెనిఫిట్స్ కింద ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలి . జీతంలో



సగం పింఛన్ పథకాన్ని కూడా అమలు చేయాలి.బిజెపి ప్రభుత్వం పేదరికము పోషక ఆహార లోపం ఆకలి సమస్యను పూర్తిగా నిర్లక్ష్యం చేసి ఐసిడిఎస్ కి అరకొర నిధులు కేటాయించడం అన్యాయం.48 సంవత్సరాల నుంచి గర్భిణులకు బాలింతలకు చిన్న పిల్లలకు సేవలు అందిస్తున్న ఉద్యోగ భద్రత లేకపోవడం దారుణం వెంటనే వాళ్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని లక్ష్మీ నరసింహ యాదవ్ డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అంగన్వాడి వర్కర్స్ కు ఆశ వర్కర్లకు వారి సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు వారికి మద్దతుగా కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తుందని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఈ సమస్యలు పరిష్కరించకపోతే కేంద్రంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే అంగన్వాడీ ఆశ వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బాలస్వామి ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు నాగలింగం నంద్యాల పార్లమెంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోఆర్డినేషన్ సభ్యులు వద్దే సాంబశివుడు రైతు సంఘం అధ్యక్షుడు సంధ్య వెంకటేష్.




# గిరిజన శంఖారావం గోడ పత్రిక ఆవిష్కరణ.

ఆంధ్ర ప్రదేశ్ నంద్యాల డిసెంబర్ 19:
జనవరి 7న జరిగే గిరిజన శంఖారావం గోడపత్రికలను ఆవిష్కరించిన నంద్యాల జిల్లాలోని రావుస్ కళాశాల ప్రిన్సిపాల్ సుంకయ్య సార్ అదేవిధంగా సిద్ధార్థ కోచింగ్ సెంటర్ డైరెక్టర్ మురళీకృష్ణ గిరిజన విద్యార్థి సమాఖ్య రాయలసీమ జిల్లాల అధ్యక్షులు రవీంద్రా నాయక్
మంగళవారం స్థానిక నంద్యాల పట్టణంలోని రావుస్ కళాశాల నందు రాహుత్ కళాశాల ప్రిన్సిపల్ సుంకయ్య చేతులమీదుగా గోడ పోస్టర్లను విడుదల చేశారు గిరిజన విద్యార్థి సమాఖ్య రాయలసీమ జిల్లాల అధ్యక్షులు రవీంద్రా నాయక్, ఆధ్వర్యంలో వచ్చేనెల 7వ తేదీన విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగే గిరిజన శంఖారావం గోడపత్రికలను రావుస్ కళాశాల ప్రిన్సిపల్ సుంకయ్య సారు చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రావుస్ కళాశాల ప్రిన్సిపాల్ సుంకయ్య మాట్లాడుతూ గిరిజనులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని, ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. గిరిజనులు హక్కుల పరిరక్షణ ధ్యేయంగా కలిసికట్టుగా ముందుకెళ్తే మరింత అభివృద్ధి చెందుతారని అన్నారు. రాష్ట్రంలోని ఉన్న గిరిజనులు సంకటితమైతే సభ విజయవంతం అవుతుందన్నారు. ప్రభుత్వం తరఫున, అన్ని విధాల సహాయ సహకారాలు ఉంటుందని తెలిపారు. రేపు జరగబోయే గిరిజన శంఖారావం కార్యక్రమం విజయవంతం అవుతుందని హర్షం వ్యక్తం చేశారు. పోస్టర్ ఆవిష్కరణలో సిద్ధార్థ కోచింగ్ సెంటర్ డైరెక్టర్ మురళీకృష్ణ అదే విధంగా రాజు నాయక్ గిరిజన విద్యార్థి సమాఖ్య తదితరులు నాయకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆడుదాం ఆంధ్ర” టీమ్ ల ఫార్మేషన్ తక్షణమే పూర్తి చేయాలి.

**-మున్సిపల్ కమిషనర్లు ఎంపీడీవోలను ఆదేశించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ మనజిర్ జిలాని సమూన్.**




ఆంధ్ర ప్రగతి నంద్యాల, డిసెంబర్ 19:
ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలకు సంబంధించి అన్ని మండలాలు, మున్సిపాలిటీలో టీమ్ ల ఫార్మేషన్ తక్షణమే పూర్తి చేసి నివేదికలు సమర్పించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ మనజిర్ జిలాని సమూన్ ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలపై అన్ని మండలాల ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లతో సమీక్ష నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి, జిల్లా పరిషత్ సీఈవో సుబ్బారెడ్డి, జిల్లా కీడాప్రాధికార అధికారి రాజు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ ఆడుదాం ఆంధ్ర క్రీడా సంబరాలకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్న నేపథ్యంలో పోటీల నిర్వహణకు మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని నిర్వహించాలని ఆదేశించారు. ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలకు సంబంధించి అన్ని మండలాలు, మున్సిపాలిటీల్లో టీమ్ ల ఫార్మేషన్ తక్షణమే పూర్తి చేసి నివేదికలు సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ఇందుకోసం ఏర్పాటు చేసిన ఆర్గనైజింగ్ కమిటీలు పూర్తిస్థాయి శ్రద్ధ తీసుకుని క్రీడా పోటీల ఏర్పాట్లకు చర్యలు గైకొనాలన్నారు. అన్ని మండలాలు, మున్సిపాలిటీలు, గ్రామ, వార్డు సచివాలయాలన్నింటికీ ఆడుదాం ఆంధ్ర క్రీడా పరికరాలు సరఫరా చేయడం జరిగిందని... 100 శాతం క్షేత్రస్థాయి ప్రాంతాలకు చేరేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. క్రీడా పోటీలకు సంబంధించిన క్రీడా పరికరాలు ఇంకా రాకపోతే తమ దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ సూచించారు. పట్టణ ప్రాంతాల్లో ఆట స్థలాలను గుర్తించి రాళ్లు లేకుండా చదను చేసుకోవాలన్నారు. క్రికెట్, బాడ్మింటన్, వాలీబాల్, కోకో, కబడ్డి వంటి క్రీడా పోటీల నిర్వహణ ప్రదేశాల్లో షామియానా, ఆరోగ్య వైద్య శిబిరాలు త్రాగునీటి వసతి, పారిశుధ్య ఏర్పాట్లపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ సంబంధించి అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో డిపిఓ మంజులవాణి, డిఎల్డిఓ కళ్యాణి, డ్వామా పిడి రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు

# కాంట్రాక్ట్,ఔట్సోర్సింగ్ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలి.



ఆంధ్ర ప్రగతి డోన్ డిసెంబర్ 19:
ఏపీఎస్ ఆర్టీసీ లో పనిచేస్తున్న కాంట్రాక్టు,ఔట్సోర్సింగ్ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని ఏపీఎస్ ఆర్టీసీ కాంటాక్ట్,అవుట్సోర్సింగ్ వర్కర్స్ ఫెడరేషన్ ఏపీ రాష్ట్ర కమిటీ కన్వీనర్ వి.తులసీరామ్,సిఐటియు పట్టణ కార్యదర్శి టి.శివరాం డిమాండ్ చేశారు.ఈ మేరకు మంగళవారం డోన్ ఆర్టీసీ డిపో మేనేజర్ శశిభూషణ్ గారిని వారి కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ ఆర్టీసిలో పని చేస్తున్న కాంట్రాక్టు,ఔట్సోర్సింగ్ కార్మికులను ప్రభుత్వం, యాజమాన్యం గాలికి వదిలేసిందని,అద్దె బస్సు డ్రైవర్లకు,ఆర్టీసీ బస్సుల్లో పనిచేస్తున్న అవుట్ సోర్సింగ్ డ్రైవర్లకు కనీసం పిఎఫ్, ఈఎస్ఐ వారాంతపు సెలవులు,పబ్లిక్ హాలిడేస్ వర్తింప చేయడం లేదని, గుర్తింపు కార్డులు కూడా ఇవ్వడం లేదని,విధుల్లో మరణించిన కార్మికుల కుటుంబాలకు నష్టపరిహారం అందడం లేదని,నిత్యావసర ధరలు,ఇంటి అద్దెలు,విద్యా, వైద్యం,కరెంటు ఖర్చులు భారీగా పెరుగుతున్నాయని, జీతాలు మాత్రం పెరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వచ్చే అరకొర వేతనాలు కూడా సక్రమంగా ఇవ్వడం లేదన్నారు. రెగ్యులర్ కార్మికుల కన్నా అదనంగా పని చేయించుకుంటున్నారని ప్రభుత్వం ఎప్పటికైనా పర్మనెంట్ చేస్తుందని,సమాన పనికి సమాన వేతనం ఇస్తుందని,అద్దె బస్సు డ్రైవర్లు, అవుట్ సోర్సింగ్ డ్రైవర్లకు రిక్రూట్మెంట్లో అవకాశాలు కల్పిస్తారన్న ఆశలతో పని చేస్తున్నారన్నారు.కార్మికులు విధుల్లో చనిపోతున్నా, సర్క్యులర్ ప్రకారం జీతాలు చెల్లించకపోయినా, ఈఎస్ఐ,పిఎఫ్ అమలు చేయకపోయినా ఆర్టీసీ యాజమాన్యం కాంట్రాక్టర్లను అడగడం లేదని,కార్మికులతో పని చేయించుకునే దానిపై పెడుతున్న శ్రద్ధ కార్మికులకు హక్కులు,చట్టాలు అమలు చేయించే విషయంలో ఆర్టీసీ యాజమాన్యం శ్రద్ధ చూపడం లేదని దీనివల్ల కష్టపడి పనిచేస్తున్న కార్మికులు నష్టపోతున్నారని కనుక నిబంధనల ప్రకారం కార్మికులకు రావలసిన అన్ని ప్రయోజనాలు అందే విధంగా చూడాలని డిఎం గారికి విన్నవించారు. సానుకూలంగా స్పందించిన ఆయన కార్మికులకు అందవలసిన ప్రయోజనాలు అందే విధంగా చూస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వెహికల్ మెయింటెనెన్స్ ఇంచార్జ్ పుల్లయ్య పాల్గొన్నారు.

# పేదల ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించండి.

**ఎమ్మెల్యే శిల్పా రవిరెడ్డి.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 19:
నంద్యాల మున్సిపాలిటీ పరిధిలోని 32వ వార్డు బొమ్మల సత్రంలో 193వ రోజు మంగళవారం ఉదయం ఏడు గంటల నుండి గడపగడపకు మా ప్రభుత్వ కార్యక్రమంలో నంద్యాల శాసనసభ్యులు పాల్గొన్నారు ముందుగా ఎమ్మెల్యేకు వార్డు వైసిపి నాయకులు స్వాగతం పలికారు గడప గడప తిరుగుతూ లబ్ధిదారులతో ఆప్యాయంగా పలకరిస్తూ సంక్షేమ పథకాలు వివరించారు. ప్రజలు కూడా వారికి ఉన్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు వాటిని అక్కడికక్కడే పరిష్కరించడం తో ప్రజలు ఎమ్మెల్యే శిల్పారవి రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.
ఈ సందర్భంగా నంద్యాల శాసనసభ్యులు శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి మాట్లాడుతూ గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో దాదాపు అన్ని సమస్యలను పరిష్కరిస్తున్నామని అదేవిధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు పేద ప్రజల కుటుంబంలో సంతోషాన్ని నింపుతున్నాయని ఏక్కడికి వెళ్లిన ప్రజలు జగనన్నను నిండు మనసుతో ఆశీర్వదిస్తున్నారని
ఎన్నడు లేని విధంగా నంద్యాల నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చెందిందని ముఖ్యంగా మెడికల్ కళాశాల అలాగే జిల్లా ప్రభుత్వ హాస్పిటల్ వైయస్సార్ అర్బన్ హెల్త్ సెంటర్లు నాడు నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ఏర్పాటు చేయడం జరిగిందని వైయస్సార్ ప్రభుత్వంలో విద్య వైద్యానికి పెద్దపీట వేస్తున్న ఏకైక నాయకుడు మన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అన్నారు ఇంతటి మంచి మనసున్న ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించాలని ఎమ్మెల్యే ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు శశికళ రెడ్డి, వార్డు ఇంచార్జ్ కాసిం, నంద్యాల జిల్లా



వైఎస్ఆర్సిపి జనరల్ సెక్రటరీ శ్రీనివాసరావు, మాధవరెడ్డి, డి. దస్తగిరి, అశోక్ రెడ్డి, ఆర్టీసీ భాస్కర్ రెడ్డి ,జమాల్ బాషా, అనంతలక్ష్మి, ఖాద్రి, షరీఫ్, నాగరాజు, సన్నీ, రమణ, శివాజీ రావు, రమణారెడ్డి, విజయ్ కుమార్ ,వైసీపీ నాయకులు అమృత రాజ్, వైసిపి యూత్ నాయకులు రెవెన్యూ అధికారులు మున్సిపల్ సిబ్బంది సచివాలయ వార్డ్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# ధనుర్మాసం సందర్భంగా తితిదే ధార్మిక కార్యక్రమాలు ప్రారంభం.

ఆంధ్ర ప్రగతి రుద్రవరం డిసెంబర్ 19:
ధనుర్మాసం సందర్భంగా రుద్రవరం మండలం, నర్సాపురం గ్రామంలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి మరియు శ్రీ రామాలయం నందు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో ధార్మిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఇందుకు సంబంధించిన కరపత్రాలను ఆలయకమిటీ మరియు ధార్మిక సభ్యులచే ఆవిష్కరించారు.ఈ సందర్భంగా తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి మాట్లాడుతూ నిర్వాహకులకు ఎటువంటి ఆర్థిక భారం లేకుండా తిరుమల తిరుపతి దేవస్థానములు వాడవాడలా, గ్రామ గ్రామాన ధార్మిక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. నాలుగు రోజులపాటు జరిగే భజనలు ఉపన్యాసముల కార్యక్రమాలలో భాగంగా మొదటి రోజు స్థానిక భజన మండలిచే భజనలు, ఇస్కాన్ ధర్మ ప్రచారకులు నిత్యతృప్తదాస్ చే శ్రీమద్రామాయణంపై ప్రవచనం జరిగినది. ఈ కార్యక్రమంలో ధర్మ ప్రచార మండలి సభ్యులు టి.వి.వీరాంజనేయరావు, ఆలయకమిటీ మరియు భజన మండలి సభ్యులు పాల్గొన్నారు.



## వైసీపీ నేతల ఆధిపత్య పోరులో..

# బలైన కౌలు రైతు..!

-వైసీపీ లో ఆధిపత్యపోరు కోసమే అరటి పంటను నరికి వేసారా..?

-6ఎకరాల్లో వేసిన పంటని నాయకుల అనుచరులు నరికివేత.

-40 లక్షలపంట నష్టం జరిగిందని మీడియా ముందు ఆవేదన వ్యక్తం చేసిన బాధితులు.

2025 వ సంవత్సరం వరకు అగ్రిమెంట్ ఉన్న నరికివేశా రంటున్న బాధితులు.

-జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేసిన బాధితులు.

-ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకుంటున్నకౌలురైతు. -ప్రాణహాని నుండి రక్షించాలంటున్న బాధితులు.









ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 19:

వైయస్సార్ కాంగ్రెసు పార్టీలో ఇద్దరు నేతలు,కొన్నేళ్ళుగా ఇద్దరి మధ్య ఆధిపత్య పోరు...ఒకనేత వెనుక కౌలు రైతు తిరుగుతున్నారనే కోపం ఒకవైపు,కౌలు రైతు గుత్త కు తీసుకున్న పొలాన్ని కొనుగోలు చేసి కౌలు రైతు వేసిన అరటి పంటను నరికి వేసిన సంఘటన బండి ఆత్మకూరు మండలం కడమల కాల్వ గ్రామంలో చోటుచేసుకుంది.ఆరు ఎకరాల్లో వేసిన అరటి పంటను ధ్వంసం చేయడంతో చేతికి వచ్చిన పంటను నష్టపోయారు.40 లక్షల నష్టం వాటిల్లిందని కౌలు రైతు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు.వివరాల్లోకి వెళితే బాధిత కౌలు రైతు పొలం వద్ద మీడియా తో మాట్లాడుతూ... మహానంది మండలం తిమ్మాపురం గ్రామానికి చెందినఖాద్రి రమణ గౌడ్ అనే కౌలు రైతు బండి ఆత్మకూరు మండలం కడమల కాల్వ గ్రామానికి చెందిన తానంగి రామ సుబ్బయ్య వద్ద సర్వేనెంబర్ 826 827 లో ఉన్న ఆరు ఎకరాలు పొలంను 2025వసంవత్సర వరకూ అగ్రిమెంట్ రాసుకొని గుత్త కు తీసుకున్నారు.ఏడాదికి గుత్త 2.70 లక్షల ప్రకారం మూడేళ్లకు గుత్త కు తీసుకున్నారు.రెండో ఏడాది పొలం యజమాని ఆరు ఎకరాల్లో మూడు ఎకరాలు బగ్గి వీరారెడ్డి, మూడు ఎకరాలు మేకల పావని కి అమ్మివేసారని అన్నారు.పొలం అమ్మేసమయంలో రమణ గౌడుకు మూడేళ్లకు గుత్త కు ఇచ్చాను,గుత్త సమయం వరకు పొలం వద్దకు వెళ్లకూడదని వారితో చెప్పారని అన్నారు.గతంలో కౌలు మరో రెండేళ్లు పెంచడానికి కోర్టు ను ఆశ్రయించానని చెప్పుకొచ్చారు.ఈ నేపథ్యంలోనే అనేక సంవత్సరాల నుండి వైసిపి పార్టీలో నేను కూడా ఉన్నానని మా పార్టీలో ఉన్న నాగభూపాల్ రెడ్డి తో తిరగడం తో పొలం కొన్నవారు జీర్ణించుకోలేక పోయారని అన్నారు.ఒకే పార్టీలో వున్న బగ్గి వీరారెడ్డి,నాగ భూపాల్ రెడ్డి ల మధ్య ఆధిపత్య పోరు నడుస్తుందని అన్నారు.నిన్న మధ్యాహ్నం మూడుగంటల సమయంలో బగ్గి వీరారెడ్డి,మేకల పావని లకు చెందిన 30 మంది అనుచరులు పొలంలో ప్రవేశించి అరటి చెట్లను నరికి వేశారని కన్నీటి పర్యంతం అయ్యారు.సంఘటన జరిగే సమయంలో నీళ్ల కోసం మోటార్ వేయడానికి వెళ్లిన నా కొడుకు చూడడంతో అరటి చెట్లను ధ్వంసం చేసేవారు పొలం లోకి ఎవరైనా అడుగుపెడితే పిక కోయండని గట్టిగా అరవడంతో భయంతో నాకు ఫోన్ చేశారని అన్నారు.గతంలో కూడా మమ్మల్ని చంపడానికి కరెంట్ పెట్టారని ఆరోపించారు.సంఘటన విషయాన్ని బండి ఆత్మకూరు పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయడానికి వెళితే ఎస్సై కోర్టు లో వుందని పిర్యాదు తీసుకోను అని చెప్పారని కౌలు రైతు పేర్కొన్నారు. చేతికి వచ్చిన అరటి పంట నరికి వేయడంతో 40 లక్షలు నష్టపోయామని ప్రభుత్వం ఆదుకోవాలని బాధిత కౌలు రైతులువేడుకుంటున్నారు.న్యాయం కోసం ఎస్పీ వద్దకు వెళ్లి మొరపెట్టుకుంటామని తెలిపారు. తమ పంటను నరికి వేసిన వారి నుండి తమకు ప్రాణహాని ఉందని రక్షణ కల్పించాలని అధికారులను వేడుకుంటున్నారు

# అంగన్వాడీలకు న్యాయం జరగాలంటే జగనన్న అరాచక పాలన అంతం కావాలి.

### -తాళాలు బద్దలు కొడితే సెంటర్లు నడవవు సచివాలయాలకు తాళాలు వేస్తాం.

ఆంధ్ర ప్రగతి డోన్ డిసెంబర్ 19:

సిఐటియు ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్త నిరవధిక సమ్మె డోన్ పట్టణంలో 8వ రోజు మంగళవారం కొనసాగింది. సిఐటియు జిల్లా కార్యదర్శి టి.శివరాం,ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు జి.షేభారాణి, సిఐటియు పట్టణ,మండల అధ్యక్షులు నక్కిశ్రీకాంత్, పి.రామాంజనేయులు,మండల కార్యదర్శి ఏవి.భాస్కర్ రెడ్డి, ప్రజా నాట్యమండలి జిల్లా కార్యదర్శి,అంగన్వాడి వర్కర్స్ యూనియన్ నాయకురాళ్లు సులోచన,రహమద్ బి, సుమలత,నాగలక్ష్మ,గుల్జార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిరంకుశంగా,దుర్మార్గంగా వ్యవహరిస్తూ అంగన్వాడి సెంటర్ల తాళాలు పగలగొట్టడం అన్యాయమని,సెంటర్లను సచివాలయాలకు అప్పగిస్తామంటే సహించమని, సచివాలయాలకు తాళాలు చేస్తామని,పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ప్రభుత్వమే శాంతి భద్రతలకు విఘాతం కలిగించే చర్యలను ప్రోత్సహించడం సిగ్గుచేటు అని,సమ్మె వల్ల కలిగే పర్యవసానాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని,ప్రభుత్వం రెచ్చగొట్టే చర్యలకు తక్షణమే స్వస్తి పలికి సమ్మెను సామరస్యంగా పరిష్కరించాలని,కార్మిక వర్గం కన్నెర్ర చేస్తే రాబోవు ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వం పుట్టి మునగడం ఖాయమని ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరవాలని హితవు పలికారు.

జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్ష నేతగా ఇచ్చిన హామీలను అమలు చేయడం, అంగన్వాడీలకు తెలంగాణ కన్నా అదనంగా వేతనాలు,సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ అమలు, మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్పు,మినీ వర్కర్లకు ప్రమోషన్లు,రిటైర్మెంట్ బెనిఫిట్స్ 5 లక్షలు,ఆఖరి వేతనంలో 50% పెన్షన్, హెల్పర్ల ప్రమోషన్లలో నిబంధనలు రూపొందించడం, రాజకీయ జోక్యం అరికట్టడం,ప్రమోషన్ వయసు 50 సంవత్సరాలకు పెంచడం సర్వీస్ లో ఉండి చనిపోయిన అంగన్వాడి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వడం,బీమా అమలు చేయడం,రిటైర్మెంట్ వయసు 62 సంవత్సరాలకు పెంచడం, వేతనంతో కూడిన మెడికల్ లీవ్ సౌకర్యం,వైయస్సార్ సంపూర్ణ పోషణ మెనూ చార్జీలు పెంచడం,గ్యాస్ ను ప్రభుత్వమే సరఫరా చేయడం, పెండింగ్లో ఉన్న సెంటర్ అద్దెలు, 2017 టీఏ బిల్లులు,ఇతర బకాయిలు వెంటనే చెల్లించాలని,లబ్ధిదారులకు నాణ్యమైన సరుకులు ఇవ్వాలని,వివిధ రకాల యాప్ లను రద్దుచేసి ఒకే యాప్ ద్వారా విధులు నిర్వహించే విధానం అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు.





# అయ్యవారి నాగలాపురం గ్రామంలో స్మశానం ఏర్పాటు చేయాలి.

ఆంధ్ర ప్రగతి కల్లూరు డిసెంబర్ 19 :

కల్లూరు మండలం అయ్యవారి నాగలాపురం గ్రామంలో స్మశానాన్ని ఏర్పాటు చేసి ప్రజలకు సౌకర్యం కల్పించాలని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు జి రామకృష్ణ, జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు మంగళవారం సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి రామకృష్ణ తోపాటు మండల కార్యదర్శి కే. మధు, మండల నాయకులు గోపి గ్రామస్తులతో కలిసి పరిశీలన చేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యవర్గ సభ్యుల జీ.రామకృష్ణ మాట్లాడుతూ గత ఎన్నో సంవత్సరాల నుండి నాగలాపురం గ్రామంలో స్మశానం ఉన్నదనీ అయితే స్మశానం పక్కనే ఉన్న పెద్ద రైతు ఈ స్థలం నాదే అంటూ కంచె వేయడం వలన గ్రామస్తులకు స్మశాన సమస్య తీవ్రమైనది అన్నారు మరణించిన వారిని అంత్యక్రియలు చేయడానికి కర్నూలు నగరానికి వచ్చి అంత్యక్రియలు చేయవలసిన దుస్థితి ఏర్పడిందని చెప్పారు గ్రామస్తులంతా కొన్ని ఏళ్లుగా అక్కడనే స్మశాన వాటికగా ఉపయోగించుకున్న స్థలంలోనే జిల్లా ఉన్నతాధికారులు స్పందించి గ్రామస్తులకు స్మశానానికి అవసరమైనంత భూమిని కొనుగోలు చేసి ఏర్పాటు చేయాలని కోరారు . స్వాతంత్రం వచ్చి 77 సంవత్సరాలు పూర్తి చేసుకున్నప్పటికీ నేటికీ గ్రామాలలో స్మశానాలు తగిన సౌకర్యాలు లేకపోవడం ఆందోళనకరమైన విషయమని పాలకుల నిర్లక్ష్యానికి ఇది అద్దం పడుతుందని వారు తెలిపారు వందల వేల ఎకరాలు భూములు కబ్జా అవుతున్నాయి కానీ గ్రామ అవసరాల కోసం రెండు ఎకరాలు ఇవ్వలేకపోతున్నటువంటి దుస్థితి ఉందని ఇది ఏమి పరిపాలన స్థానిక ఎమ్మెల్యే కార్పొరేటర్ తదితర ప్రజాప్రతినిధులు స్పందించకపోవడం వీరికి ప్రజల పట్ల ఉన్న శ్రద్ధ ఏమిటో అర్థమవుతుందని ఇప్పుడైనా తక్షణమే ప్రజాప్రతినిధులు అధికారులు స్పందించి ఇప్పుడున్న స్థలంలోనే అయ్యవారి నాగలాపురం గ్రామానికి స్మశానం ఏర్పాటు చేసి అసౌకర్యం లేకుండా ప్రజలు ఇబ్బందులు పడకుండా చేయాలని వారు విజ్ఞప్తి చేశారు లేని పక్షంలో ప్రజలందరినీ రాజకీయాలతో సంబంధం లేకుండా ఐక్యం చేసి పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పెదపాడు గోపి, గ్రామస్తులు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఈవీఎంల స్ట్రాంగ్ రూములు, ఓట్ల లెక్కింపు కేంద్రాల భవనాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ.

ఆంధ్ర ప్రగతి నంద్యాల, డిసెంబర్ 19:



జిల్లాలో రాబోయే సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి ఈవీఎంల భద్రతా రూములు, ఓట్ల లెక్కింపు కేంద్రాలకు అవసరమయ్యే భవనాలను జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ పరిశీలించారు. మంగళవారం సాయంత్రం పట్టణ శివారు ప్రాంతంలోని ఆర్జియం ఇంజనీరింగ్ కాలేజీ, శాంతిరాం ఫార్మసీ అండ్ ఇంజనీరింగ్ కాలేజీలలోని భవనాలను జిల్లా ఎస్పీ కే. రఘువీర్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డిలతో కలిసి పరిశీలించారు.

2024 సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి అసెంబ్లీ, పార్లమెంట్ నియోజకవర్గాల పోలింగ్ పిదప ఈవీఎంల భద్రతా భవనాలు, ఓట్ల లెక్కింపు కేంద్రాలకు అవసరమయ్యే భవనాలను పరిశీలించారు. ఒక్కో నియోజకవర్గానికి అసెంబ్లీకి రెండు భవనాలు, పార్లమెంట్ కు రెండు భవనాలు చొప్పున నాలుగు భవనాలు, ఆరు నియోజకవర్గాలకు 24 భవనాలు అవసరం అవుతాయని గుర్తించారు. వీటితో పాటు అన్ని నియోజకవర్గాల పోలింగ్ సిబ్బందికి, సెక్యూరిటీ సిబ్బందికి అవసరమయ్యే భవనాలను కూడా పరిశీలించి చేపట్టాల్సిన ఏర్పాట్లపై చర్చించారు. సబ్ డివిజన్ డిఎస్పి మహేశ్వర రెడీ, స్పెషల్ బ్రాంచ్ డి.ఎస్.పి సంతోష్, ఆర్డిఓ శ్రీనివాసులు తదితరులు వారి వెంట ఉన్నారు.

# తాసిల్దార్ కార్యాలయం వద్ద వంట వార్పు చేసి నిరసన తెలిపిన అంగన్వాడీలు.

ఆంధ్ర ప్రగతి పాణ్యం డిసెంబర్ 19




పాణ్యం మండలం లో అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్ లో అంగన్వాడి వర్కర్స్ సమస్యలు పరిష్కరించాలని జరుగుతున్న 8వ రోజు నిరవధిక సమ్మెలో భాగంగా ఎమ్మార్వో ఆఫీస్ ముందు పంట మార్పు కార్యక్రమం చేసి. ధర్నా చేసి ఎమ్మార్వో గారికి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేయడం జరిగినది ఈ కార్యక్రమానికి అంగన్వాడి వర్కర్స్ హ్యాండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు వెంకటమ్మ. అధ్యక్షత నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిఐటియు మండల కార్యదర్శి కె భాస్కర్ గారు హాజరై వారు మాట్లాడుతూ అంగన్వాడీల సమస్యలు పరిష్కారం చేయాలని అనేక దశలవారీగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన ఇంతవరకు పరిష్కారం చేయలేదని అందుకు రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో సమ్మెబాట పట్టడం జరుగుతుందని అన్నారు న్యాయమైన డిమాండ్లు అంగనవాడి లకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం తెలంగాణ కన్నా అదనంగా వేతనాలుపెంచాలని. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాండ్ డ్యూటీ ఇవ్వాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్ 50 లక్షలు ఇవ్వాలని వేతనంలో సగం పెన్షన్ ఇవ్వాలని ప్రీ స్కూల్ బలోపేతం చేయాలని అంగన్వాడీలకు రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేయాలని హెల్పర్ ప్రమోషన్లకు వయోపరిమితి 50 సంవత్సరాలకు పెంచాలని ప్రమోషన్ లో రాజకీయ జోక్యం అరికట్టి వేతనంతో కూడిన మెడికల్ లీవ్ ఇవ్వాలని అంగన్వాడీ పిల్లలకు అమ్మ ఒడి యూనిఫామ్ ఇవ్వాలని వైయస్సార్ సంపూర్ణ పోషణ మెన్ చార్జిపెంచాలని గ్యాస్ .ప్రభుత్వమే సరఫరా చేయాలని. 2017 నుండి పెండింగ్ లో ఉన్న పీఏ బిల్లులు ఇవ్వాలని లబ్ధిదారులకు న్యాయమైన ఆహారాన్ని సరఫరా చేయాలని ఆయిల్ కందిపప్పు పెంచాలని సీనియార్టీ ప్రకారం వేతనాలు ఇవ్వాలని సూపర్వైజర్ పోస్టులకు వయోపరిమితి తొలగించాలని సర్వీస్ లో ఉండీ చనిపోయిన కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలి ని.బీమా అమలు చేయాలని ఈ న్యాయమైన డిమాండ్లను పరిష్కారం చేయని యెడల అంగన్వాడీల సత్తా ఏంటో చూపిస్తామని వారు హెచ్చరించారు . అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఎమ్మార్వో కి అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో అన్ని గ్రామాల అంగనవాడి టీచర్ ఆయాలు సిఐటియు మండల కార్యదర్శి కే భాస్కర్ .విద్యార్థి సంఘం నాయకులు ప్రతాప్ వెంకటమ్మ .స్వరూప మరియమ్మ .ప్రభాతమ్మ లలితమ్మ . అనసూయ లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

# పేదల భూములను మాయ చేస్తున్న పాణ్యం రెవెన్యూ సిబ్బంది.

**-పూర్వీకుల నుంచి పిత్రార్జితం ద్వారా సంక్రమించిన ఆస్తిని ఆక్రమణదారులు ఆక్రమించుకుంటే వారిని అనుభవదారులని రెవెన్యూ సిబ్బంది ఎలా నిర్ణయిస్తారు.?**

**-ఆర్ ఓ ఆర్, ఆర్.ఎస్.ఆర్, మరియు ఈ సీ లో ఉన్న నిజమైన హక్కుదారుడునీ కాదని భూమి కానీ అక్రమనదారులకు ఎలా హక్కుదారుడని నివేదిక ఇస్తారు.?**

ఆంధ్ర ప్రగతి పాణ్యం డిసెంబర్ 19:
పాణ్యం తాసిల్దార్ కార్యాలయంలో ఉన్న రెవెన్యూ సిబ్బంది పేదల భూములను మాయం చేస్తున్నారని అంబేద్కర్ పూలే విజ్ఞాన కేంద్రం వ్యవస్థాపకులు మరియు న్యాయవాది బాలస్వామి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... నంద్యాల జిల్లా పాణ్యం మండలం పాణ్యం గ్రామ నివాసి అయిన శ్రీ నల్లమక్బుల్ తండ్రి హుస్సేన్సా వీరికి సర్వేనెంబర్ 410 లో 89 సెంట్లు భూమి వీరి తండ్రిగారైన నల్ల హుస్సేన్సా కి పిత్రార్జితం ద్వారా ఆస్తి సంక్రమించినది. భూమి బ్రాహ్మణ సామాజిక వర్గానికి చెందిన గురు రాజారావు తండ్రి నాగరాజు రావు తనకున్న రాజకీయ పలుకుబడితో దౌర్జన్యంతో కుట్రపూరితంగా వారి యొక్క భూమిని తన కబంధహస్తాల్లో ఆక్రమించుకొని పంట పండించుకుంటున్నారు. గతంలో కూడా పాణ్యం పోలీస్ ఆఫీసర్ తో ఈ అమాయకులను లాఠీలతో భయంకరంగా కొట్టించి సంతకాలు చేయాలని ఒత్తిడి చేశారు. అయినప్పటికీ కూడా ఆ బాధితులు తలవంచకుండా ఈ ఆస్తి మాది అంటూ ఆ ఎస్ఐకి చెప్పినప్పటికీ వినకుండా భయంకరంగా కొట్టించినారు. ఈ విషయం మీడియాకు గాని ప్రజా సంఘాలకు గాని బయటికి తెలియకుండా పోలీసులు దుర్మార్గానికి ఒడిగట్టారని ఆరోపించారు. అదేవిధంగా ఈ భూమి నల్ల మబ్బులు మాకు వారసత్వంగా వచ్చిందంటూ రెవెన్యూ ఆధారాలతో అనగా ఆర్ ఎస్ ఆర్, ఈ.సీ, ఈ రికార్డులను భూ యజమాని నల్ల మబ్బులు అంటూ స్పష్టంగా ఉంది. కొంతమంది రెవెన్యూ అధికారులు దుర్మార్గానికి వడిగట్టి లంచాలకు పాల్పడి అక్రమ సంపాదన ధ్యేయంగా పేదల



ఆస్తులను ఉన్నోడికి కట్టబెడుతున్నారు. హక్కుదారుడు ఒకడు అయితే అనుభవించే వాడు మరొకడు. స్పందనలో అర్జీ ఇవ్వగా దీనికి స్పందించినటువంటి రెవెన్యూ అధికారులు మ్యానువల్ అడంగల్, ఫసాలి 1423 , దీని ప్రకారం అప్పటి ఎమ్మార్వో సర్వే నంబరు 410 నందు పట్టాదారు నల్ల హుస్సేన్ తండ్రి జత్రి సాబ్, ఖాతా నంబరు 432 ఆర్ఎస్ఆర్ మరియు ఆర్ ఓ ఆర్ వీరిని అక్కుదారులుగా చూపిస్తూ అనుభవదారుని బ్రాహ్మణ కులానికి చెందిన గురు రాజారావు తండ్రి నాగరాజు రావు లను చూపించడం చాలా దుర్మార్గమైన చర్య అన్నారు. ఈ విషయంపై రెవెన్యూ అధికారుల పైన చీఫ్ కమిషనర్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ వారికి ఫిర్యాదు చేస్తామన్నారు. ఇలాంటి అధికారులు రాజకీయ నాయకులకు తొత్తులుగా పనిచేయడం దుర్మార్గమైన చర్య అన్నారు. ప్రజాసంఘాలు పాణ్యం ఎమ్మార్వో ఆఫీస్ ముందర పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమాలు నిర్వహిస్తాం ఆ పేదల ఆస్తి పేదలకు చెందాలి. కానీ పవిత్రమైన వృత్తిలో ఉంటూ కొంతమంది వ్యక్తులు కూడా




అక్రమార్కులకు భూమి కట్టబెట్టాలని చూడడం చట్ట విరుద్ధం. పేదల భూములను మాయం చేస్తూ ఇతరులను హక్కుదారులుగా చూపిస్తున్న పాణ్యం రెవెన్యూ అధికారుల వైనం, పూర్వికుల నుంచి పిత్రార్జితం ద్వారా సంక్రమించిన ఆస్తిని ఆక్రమణదారులు ఆక్రమించుకుంటే వారిని అనుభవదారులని రెవెన్యూ సిబ్బంది ఎలా నిర్ణయిస్తారని ప్రశ్నించారు? ఇంకోవైపు భూ యజమానికి ఆర్ ఓ ఆర్, ఆర్ ఎస్ ఆర్, మరియు ఈసీ ఉన్న నిజమైన అక్కుదారుడిని కాదని భూమి కానీ ఆక్రమణదారులకు ఎలా అక్కుదారుడని నివేదిక ఇస్తారు ప్రశ్నించారు? వీటన్నిటి పైన ప్రజాసంఘాలు మమేకమై ముస్లిం మైనార్టీలకు చెందిన భూమిని వారికి చెందే విధంగా కార్యరూపం దాల్చి తప్పు చేసిన అధికారులను సస్పెండ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ విషయం పై ఉన్నతాధికారులు ఎలా న్యాయం చేస్తారో వేచి చూద్దాం.

# సంక్షేమ పథకాల రారాజును మరో సారి ఆశీర్వదించండి.

## -ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి

ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 19:
దేశంలోనే అతి ఎక్కువగా సంక్షేమ పథకాలు అందిస్తున్న రారాజు సీఎం జగన్ మోహన్ రెడ్డిని ప్రజలు మరోసారి ఆశీర్వ దించాలని నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి ప్రజలను కోరారు. మంగళవారం నాడు నంద్యాల మున్సిపాలిటీ పరిధిలోని 36వ వార్డు లో 194వ రోజు వార్డు కౌన్సిలర్ నాగిని రవిసింగారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి పాల్గొన్నారు ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డికి నాగిని రవి సింగారెడ్డికి వార్డు వైసిపి నాయకులు గజమాలతో స్వాగతం పలికారు.
పేదలు, మహిళలు, రైతులకు సంక్షేమ పథకాలు అందాలంటే జగన్మోహన్ రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి ని చేసుకోవాలని ఎమ్మెల్యే ప్రజలను కోరారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిల్పా రవిరెడ్డి మాట్లాడుతూ ప్రజలకు పారదర్శకంగా పథకాలను అందచేసేందుకు సచివాలయం, వాలంటీర్ల వ్యవస్థలను ఏర్పాటు చేశారని, తద్వారా ఎటువంటి అవినీతికి తావులేకుండా పథకాలు ప్రజల్లోకి వెళ్తున్నాయని వివరించారు.తాము నియోజకవర్గంలో ప్రతి ఇంటికి పర్యటిస్తున్న సమయంలో ప్రజలందరూ వారి సంతోషాన్ని వ్యక్తం చేస్తున్న తీరు వారు చూపిస్తున్న ఆప్యాయత నా మనసుకు ఎంతో సంతోషం అనిపించింది అన్నారు. వైఎస్ జగన్ పాలనలో పూరి గుడిసెల్లో ఉండేవాళ్లు కూడా డాక్టర్లు, ఇంజినీర్లు



అవుతున్నారని చెప్పుకొచ్చారు. విద్యావ్యవస్థలో వైసీపీ ప్రభుత్వం తీసుకువచ్చిన సంస్కరణలతో విద్యార్థుల తలరాతలు మారిపోతున్నాయని వారి జీవితాల్లో సీఎం జగన్ వెలుగులు నింపుతున్నారని
అందరి సంక్షేమం కోసం ఆలోచించే ముఖ్యమంత్ర వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ని ప్రజలంతా మరోమారు ఆశీర్వదించేందుకు సిద్ధంగా ఉన్నారని, 2024 ఎన్నికల్లో వైఎస్సార్సీపీ ఘన విజయం సాధించడం తథ్యమని అన్నారు.
ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ మాబున్ని సా, రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు శశికళ రెడ్డి, రాష్ట్రదృశ్యకళల డైరెక్టర్ సునీత అమృతరాజ్, మున్సిపల్ వైస్ చైర్మన్లు గంగిశెట్టి శ్రీధర్, పామ్ షావలి, నంద్యాల పట్టణ అధ్యక్షులు పడకండ్ల సుబ్రహ్మణ్యం, పున్న శేషయ్య, జాకీర్ హుస్సేన్, పట్టణ సచివాలయాల కన్వీనర్ డాల్మిల్ అమీర్, వార్డు వైసిపి నాయకులు జయప్రకాష్,జయసింహరెడ్డి, సునీల్ రెడ్డి ,విజేశ్వర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, వెంకటేష్ యాదవ్, సుబ్బ లక్ష్మయ్య, ఆంజనేయులు, శివరామయ్య, ప్రద్యున్న రెడ్డి, ఆంధ్ర మెడికల్ రమేష్ , దేవా బ్రదర్స్, చల్లా సత్యం,శికమని,రంజిత్, దామోదర్ రెడ్డి ,చాకలి పుల్లయ్య ,ఆలమూరు రవి, వైసిపి కౌన్సిలర్స్ తమిమ్, మజ్జిద్, శాదిక్,కలాం, మేస చంద్రశేఖర్, కృష్ణమోహన్ ,పున్నా రాజేశ్వరి, షాహనాజ్,అనూష, ఎద్దు మనోరంజని, సమ్మద్, తబ్రేజ్, కోఆప్షన్ సభ్యులు శోభారాణి, సలాముల్ల, వైసిపి నాయకులు లక్ష్మీనారాయణ, కిరణ్ కుమార్, సోమశేఖర్ రెడ్డి, అమృత రాజ్, రహమతుల్లా, రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ సెక్రటరీ కారు రవికుమార్, రెవిన్యూ అధికారులు మున్సిపల్ సిబ్బంది వార్డు వాలంటీర్లు పాల్గొన్నారు



# గ్రామ సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేసిన సిపిఎం నాయకులు

ఆదోని
గ్రామ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గడపగడపకు వచ్చిన ఎమ్మెల్యే గారికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు భాష మరియు స్థానిక నాయకులు దస్తగిరి భాష రహిమాన్, మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు ఆదోని మండలం హానవాల్ గ్రామంలో



సుమారు 1000 ఎకరాలకు పైగా ఉండే రైతుల ఆయకట్టు రాస్తా సమస్య తీవ్రంగా ఉందని, అలాగే గ్రామంలో అంగన్వాడి భవనం శిథిలావస్థకు చేరుకొని పిల్లలు బడికి రావాలంటే భయపడుతున్నారని దానికి మరమ్మతులు చేపట్టాలని కోరారు. అలాగే లక్ష్మీపురం క్యాంపులో సిసి రోడ్లు డ్రైనేజీలు లేక ఎక్కడెక్కడ రోడ్డుపైనే నీళ్లు వెళ్లే పరిస్థితి ఉందని వెంటనే సిసి రోడ్లు, డ్రైనేజీలు నిర్మించాలని కోరారు.

# ప్రార్థించే పెదవులు కన్నా సాయం చేసే చేతులు మిన్న.

## -300 మందికి దుస్తులు పంపిణీ



ఎమ్మిగనూరు
ఎమ్మిగనూరు పట్టణంలో క్రిస్టియన్ రిఫార్మర్ చర్చ్ నందు మల్లెల గ్రూప్ ఆధ్వర్యంలో అందరి క్రిస్మస్ వేడుకలు పాస్టర్ రవితేజ వరప్రసాద్ సంఘ పెద్దలు సల్మాన్ మల్లెల కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో దుస్తులు పంపిణీ చేసి ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మల్లెల గ్రూప్ అధినేత మల్లెల ఆల్ ఫ్రెండ్స్ రాజ్ టిడిపి నాయకులు కదిరికోట ఆదెన్న సామాజికవేత సలీం ఇస్మాయిల్ వికలాంగుల నాయకులు నాగరాజ్ మాట్లాడుతూ. బైబిల్ గ్రంథంలో ఉన్న వాక్యాన్ని నిన్ను వలె నీ పొరుగు వారిని ప్రేమించు వాక్యాన్ని మల్లెల ఆల్ఫ్రెడ్ రాజ్ వాళ్ళ కుటుంబం పెద్దల నుండి తరతరాలుగా కొనసాగిస్తున్నారు ప్రార్థించే పెదవుల కన్నా సహాయం చేసే చేతులు మిన్న ఈ పండుగను ప్రతి పేదవాడు సంతోషంగా జరుపుకోవాలని ముందుగానే దుస్తులు పంపిణీ చేశారు డిసెంబర్ 25న క్రైస్తవులు మాత్రమే క్రిస్మస్ పండుగను జరుపుకుంటారు. కులాలకు అతీతంగా అందరూ క్రిస్మస్ పండగ జరుపుకోవాలని పేదలకు వికలాంగులు వితంతువులు వృద్ధులు కు 18 సంవత్సరాల నుండి దుస్తులు పంపిణీ చేస్తున్నారు ఎప్పుడు మాదిరిగానే ఈ సంవత్సరం 300 మందికి దుస్తులు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో మల్లెల గ్రూప్ మహిళా సంఘ నాయకురాలు భారతమ్మ తదితరుల నాయకులు పాల్గొన్నారు

# పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు

## - వైసిపి యువనేత ప్రదీప్ రెడ్డి



ప్రతినిధి పెద్దకడుబూరు
రాజకీయ పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందని వైఎస్ఆర్సిపి యువనేత ప్రదీప్ రెడ్డి తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని హెచ్ మురవాణిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. ప్రతి గడపకు తిరుగుతూ సంక్షేమ పథకాలు గురించి, వాటి లబ్ది గురించి అడిగి తెలుసుకున్నారు. అలాగే అర్హత ఉండి సంక్షేమ పథకాలు అందకపోతే తమ దృష్టికి తీసుకొని రావాలని, పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా కృషి చేయాలని వైసీపీ యువనేత ప్రదీప్ రెడ్డి ఆదేశించారు. అనంతరం గ్రామ సచివాలయం -1లో సచివాలయ సిబ్బందితో ప్రదీప్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, రామ్మోహన్ రెడ్డి సమావేశం నిర్వహించారు. గ్రామంలో అర్హులైన పేదలందరికీ ముఖ్యమంత్రి వైయస్. జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి.గ్రామ సర్పంచ్ జానకమ్మ. దేవదానం. గజేంద్ర రెడ్డి. సర్పంచ్ రామాంజనేయులు. రఘురాం. ఎమ్మార్వో వీరేందర్ గౌడ్. ఏవో వరప్రసాద్. ఏఈ మల్లయ్య. సాయికుమార్. ముక్కరప్ప. ఆర్లప్ప. తదితరులు పాల్గొన్నారు

# కొత్త సంవత్సర వేడుకలు

## -డ్రగ్స్ సరఫరాలపై పోలీసుల దృష్టి

హైదరాబాద్,డిసెంబర్19
కొత్త సంవత్సర వేడుకల్లో భాగంగా నగరంలో డ్రగ్స్ సరఫరాపై పోలీసులు ప్రత్యేక దృష్టి పెట్టారు. ఎక్కడిక్కడ తనిఖీలు నిర్వహిస్తూ డ్రగ్స్ సరఫరాను అడ్డుకునేందుకు చర్యలు చేపట్టారు. ఇప్పటికే పలుచోట్ల భారీగా డ్రగ్స్ పట్టుబడ్డాయి. తాజాగా నగరంలో టీఎస్ఎన్ఏబీ ఆకస్మిక తనిఖీలు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో హైదరాబాద్‌లో ఏపీకి చెందిన భీమవరం, నెల్లూరు డ్రగ్స్ ముఠాలను అదుపులోకి తీసుకున్నారు. గడిచిన 24 గంటల్లో నగరంలో భారీగా డ్రగ్స్ సీజ్ చేశారు. ఎస్ఆర్ నగర్, చైతన్యపురి, ఫిలింనగర్‌లో పలు ముఠాలను అరెస్ట్ చేశారు. న్యూ ఇయర్ వేడుకలే టార్గెట్ డ్రగ్స్ సరఫరా జరుగుతున్న నేపథ్యంలో మూడు పోలీస్ కమిషనరేట్ పోలీసులు మరింతగా అప్రమత్తమయ్యారు. టీ నాబ్ పోలీస్ ,హైదరాబాద్ టాస్క్ ఫోర్స్ ,ఎస్ఓటీ పోలీసులు రంగంలోకి దిగి డ్రగ్స్ సరఫరాపై మరింత దృష్టి సారించారు. ప్రధానంగా పబ్బులు, బార్లపై దృష్టి కేంద్రీకరించారు. ఎక్కడెక్కడ ఇది సరఫరా అవుతందో గుర్తించే పనిలో పడ్డారు.

# ఆ వ్యూహం ఆయనకు..

# బలమా..? బలహీనతా...?

ఆంధ్ర ప్రగతి అమరావతి డిసెంబర్ 19:

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పునర్విజయ ప్రాప్తికోసం పథకరచనలో నిమగ్నం అయ్యారు. అంచెలవారీ ఎత్తులను ఆయన ఆరంభించారు. అసంతృప్తులు రేగితే.. తత్ క్షణమే వాటిని బుజ్జగించే వ్యవస్థను రూపుదిద్దుతున్నారు. మూడునెలల దూరంగల ఎన్నికల సమరాంగణంలో పై చేయి సాధించడానికి ప్రత్యక్ష కార్యాచరణకు ఉపక్రమిస్తున్నారు. రాజకీయంలో ఎప్పుడూ కూడా అంతిమలక్ష్యం విజయం మాత్రమే.

నిర్దయ, నిర్మోహమాటత్వం, ప్రజల మనసులను గెలవలేకపోయిన నాయకులు ఎంతటివారైనా సరే నిర్దాక్షిణ్యంగా పక్కన పెట్టడం అనేదే.. జగన్మోహన్ రెడ్డి వ్యూహంగా కనిపిస్తోంది. ఆ వ్యూహం అమలు చేయడంలో దూకుడు కనిపిస్తోంది. ఇంతకూ ఆ వ్యూహం ఆయనకు బలమా? బలహీనతా? ఈ కోణంలో సాధికార విశ్లేషణే ఈ వారం గ్రేట్ ఆంధ్ర కవర్ స్టోరీ!

'గాంబెట్టో' అని ఇటాలియన్ భాషలో ఒక పదం ఉంటుంది. ఎదుటివారిని బోల్తా కొట్టించేలా వేసే ఎత్తుగడను ఇలా అంటారు. ఆ ఇటాలియన్ పదం నుంచి గాంబిట్ అనే ఇంగ్లిషు పదం పుట్టింది. ఆ పదం చదరంగం క్రీడలో ఒక రకమైన ప్రారంభానికి తగిన పేరుగా స్థిరపడిపోయింది. తెల్లపావులతో ఆటను ప్రారంభించే వాళ్లు కొన్ని పావులను ప్రారంభంలోనే పోగొట్టుకోవడం ద్వారా.. తర్వాత్తర్వాత పైచేయి సాధించే వ్యూహంతో ఆడడాన్ని గాంబిట్ ఓపెనింగ్ అంటారు. ముందు కొన్ని పావులు పోతాయి. ప్రత్యర్థి పావులను పోగొట్టుకుంటున్నాడనుకుని.. అవతలి ఆటగాడు దూకుడు పెంచేలోగా ఉచ్చు బిగించేస్తారు. సులువుగా ఆధిక్యంలోకి వచ్చేస్తారు.

ఇప్పుడు ఏపీ రాజకీయాల్లో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దూకుడును గమనిస్తోంటే.. ఈ తరహా ఎత్తుగడ జ్ఞప్తికి వస్తోంది. 151 ఎమ్మెల్యే సీట్లతో అసామాన్యమైన బలాన్ని కలిగిఉన్న జగన్మోహన్ రెడ్డి.. తన పావులను కొన్నింటిని వదులుకోవడానికి సిద్ధపడుతున్నారు. మనం ఇక్కడ కీలకంగా గమనించాల్సింది ఏంటంటే.. ఆయన సీట్లను వదులుకోవడం లేదు. వ్యక్తులను మాత్రమే వదులుకోవడానికి సిద్ధపడుతున్నారు. నియోజకవర్గాల ఇన్చార్జిల మార్పు వైఎస్సార్ కాంగ్రెస్ లో ముమ్మరంగా జరుగుతోంది. వచ్చే ఎన్నికలలో పోటీచేయబోయే అభ్యర్థులను జగన్ దాదాపుగా ఖరారు చేస్తున్నారు. పలుచోట్ల సిటింగ్ ఎమ్మెల్యేలను మారుస్తున్నారు. ఎంపీలను కూడా ఎమ్మెల్యేలుగా బరిలోకి దించబోతున్నారు.

ప్రధానంగా ఏ పార్టీ అయినా గెలుపే లక్ష్యంగా పనిచేస్తుంది. ఆధునికతరంలో పార్టీలు నాయకుల చరిష్మా గురించి, బలసంపత్తుల గురించి తాము ఆనోటా ఈనోటా వినే కబుర్ల కంటె, తాము ప్రత్యేకంగా నియోగించుకున్న సంస్థలు నిర్వహించే సర్వే నివేదికల మీదనే, అంటే- తమకు రహస్యంగా అందుతున్న ప్రజాభిప్రాయం మీదనే ఆధారపడుతున్నాయి. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కూడా అందుకు అతీతమైనదేమీ కాదు. ప్రశాంత్ కిషోర్ సంస్థలు వైసీపీకోసం ఏపీలో సేవలందిస్తున్నాయి. వీరు నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజల నాడిని గమనిస్తున్నారు. సర్వేలు చేస్తూ ఎవరికి సానుకూలత ఉందో కూడా గమనిస్తున్నారు. వారి నివేదికలే ప్రధాన ప్రాతిపదికగా అభ్యర్థుల మార్పు జరుగుతున్నట్టుగా గుసగుసలు వినిపిస్తున్నాయి.

జగన్మోహన్ రెడ్డి ఇలాంటి మార్పుల నిర్ణయాల ద్వారా..కొందరు నాయకులను కోల్పోవడానికి సిదపడుతున్నట్టే అనుకోవాలి. ఆయన మళ్లీ తమకు ఖచ్చితంగా టికెట్ ఇవ్వరు అని చాలా కాలం కిందటే గ్రహించిన ఉండవిల్లి శ్రీదేవి, ఆనం రామనారాయణరెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, మేకపాటి చంద్రశేఖర రెడ్డి లాంటివాళ్లు ఎన్నడో తెలుగుదేశం పంచకు చేరుకున్నారు. తాజా పరిణామాల్లో పార్టీ ఇన్చార్జిగా మరో నాయకుడిని ప్రకటించగానే.. జగన్ కు ఎంతో సన్నిహితుడైన ఎమ్మెల్యేగా గుర్తింపు ఉన్న ఆళ్ల రామకృష్ణారెడ్డి ఎమ్మెల్యే పదవికే కాదు, పార్టీ సభ్యత్వానికి కూడా రాజీనామా చేసేశారు.

గాజువాకలో కూడా రాజీనామా మాట వినిపించినా.. తర్వాత బుజ్జగింపులు ఫలించాయి. మరికొన్ని నియోజకవర్గాలకు కూడా పార్టీ ఇన్చార్జిలను మారుస్తూ నిర్ణయాలు వెలువడుతున్నాయి. అలాగే.. ప్రస్తుతం ఎంపీలుగా ఉన్నవారిని ఎమ్మెల్యేలుగా బరిలోకి దించే ప్రయత్నం కూడా చేస్తున్నారు. దీనివల్ల ఆశలు భంగపడుతున్న ప్రస్తుత సిటింగ్ ఎమ్మెల్యేలు, అలాగే ఈ నాలుగేళు ్లగా పార్టీ నియోజకవర్గ ఇన్చార్జిగా సేవలందిస్తున్న నాయకులు అసంతృప్తికి గురయ్యే అవకాశం ఉంది.

కేవలం బుజ్జగింపుల కోసం జగన్ ప్రత్యేకంగా కొన్ని బృందాలనే నియమించుకుంటున్నారు గానీ.. వాటివల్ల గొప్ప ఫలితం ఉంటుందని అనుకోవడం భ్రమ. కనీసం కొన్ని వికెట్లు అయినా రాలుతాయి. కొందరు నాయకులైనా పార్టీని వీడుతారు. అలా జరిగినా, జగన్మోహన్ రెడ్డికి అది అనూహ్య పరిణామం కాకపోవచ్చు. కొన్ని పావులను కోల్పోవడానికి సిద్ధపడే, ప్రస్తుతం అధికారంలో ఉన్న పార్టీ నాయకుడిగా.. ఆయన తెల్లపావులతో.. పైన చెప్పుకున్నట్టుగా గాంబిట్ వ్యూహంతో ఆట ప్రారంభిస్తున్నారు.

వైఎస్సార్ కాంగ్రెస్ పెద్దల్లో ఎవ్వరిని పలకరించినా ఈసారి జగన్ మరింత రికార్డు మెజారిటీతో విజయం సాధిస్తారని చాలా ధీమాగా చెబుతున్నారు. కాస్త అతిశయంగా అనిపించవచ్చు గానీ.. సజ్జల రామకృష్ణారెడ్డి లాంటి వాళ్లు మీడియా ముందుకు వస్తే చాలు.. కుప్పం సహా మొత్తం 175 స్థానాలు తామే గెలవబోతున్నామని అంటున్నారు. తెదేపా- జనసేన కూటమికి సున్న స్థానాలు దక్కుతాయని జోస్యం చెబుతున్నారు. కుప్పంలో చంద్రబాబును ఓడించడం పెద్ద విశేషం కాకపోవచ్చు గానీ.. మొత్తం 175 గెలవడం చోద్యం అనిపిస్తుంది. పోనీ హైప్ కోసం అలా చెప్పారని అనుకున్నప్పటికీ.. వాటిలో కొన్ని సీట్లయినా ప్రత్యర్థులకు తప్పకుండా దక్కుతాయి. ఇంతకూ అంత ధీమాగా 175 అనే మాట ఎలా అనగలుగుతున్నారు?

జగన్ సర్కారుకు తమ ప్రభుత్వం పాలనలోకి వచ్చిన తర్వాత.. ప్రజలను శాశ్వతంగా సమ్మోహన పరిచే అద్భుత పథకాలను అమలు చేస్తున్నాం అని ఒక నమ్మకం ఉంది. తమ పథకాలు ఎలాంటివంటే.. రాష్ట్ర ప్రజలు యావత్తూ.. మరో ముప్పయ్యేళ్లపాటూ జగన్ నే సీఎంగా కోరుకుంటున్నారని వారు భావిస్తున్నారు. ఈ క్రమంలో నియోజకవర్గాల్లో పార్టీ ముద్ర మీద ఎవరిని నిలబెట్టినా గెలిచేస్తారని వారికి ఒక బీభత్సమైన నమ్మకం. అభ్యర్థులకు ఎలాంటి ప్రత్యేకమైన విలువ లేదని, జగన్ బొమ్మ చూసే జనం గెలిపిస్తారని వారు అంటున్నారు. ధీమా గురించి మాట్లాడాల్సి వస్తే.. ఇలా ఘనంగానే చెబుతున్నారు గానీ.. వారి పథకాల మీదనే అంత నమ్మకం ఉంటే.. ఎమ్మెల్యేల స్థానంలో కొత్త ఇన్చార్జిలు ఎందుకు? కొందరు ఎమ్మెల్యేలను పక్క ఊర్లకు మార్చడం ఎందుకు? మంత్రుల్ని కూడా మార్చడం ఎందుకు? ఇలాంటి సందేహాలు ఎవరికైనా కలుగుతాయి?

ఆఫ్ ది రికార్డ్ మాటల్లో పార్టీ పెద్దలు చెబుతున్న మాట ఏంటంటే.. 'పథకాలకు అద్భుత ప్రజాదరణ ఉంది.. ప్రజలు జగన్ కు నీరాజనం పడుతున్నారు. కానీ ఎమ్మెల్యే గ్రాఫ్ బాగాలేదు. కేండిడేట్ ను మారిస్తే మనదే విజయం' అనే! నిజం చెప్పాలంటే ఇది ఒక రకమైన ఆత్మవంచన! జగన్ కు, పథకాలకు అంత బీభత్సమైన ప్రజాదరణ ఉంటే గనుక.. ఎమ్మెల్యేలపై నెగటివిటీ ఏమాత్రం పనిచేయదు. దారినపోయే దానయ్యను నిలబెట్టినా గెలిచేతీరాలి. కానీ.. విజయావకాశాలు తేడా కొడుతున్నట్టుగా కనిపిస్తున్న ప్రతిచోటా.. ఆ పరిస్థితుల్ని ఎమ్మెల్యేల మీదకు నెట్టేసి, వారిని మార్చేసి చేతులు దులుపుకుంటున్నారనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది.

ఏదో కాస్త గౌరవం ప్రకటిద్దాం అని పైన గాంబిట్ పద్ధతిలో వదులుకోదలచుకున్న పావులుగా కొందరు ఎమ్మెల్యేలను చేజార్చుకుంటున్నారని చెప్పుకున్నాం. నిజానికి పావులుగా కాదు, వారిని బలిపశువులుగా మారుస్తున్నారు. ఒకవేళ స్థానిక సమీకరణాల్లో పార్టీకి సానుకూల అంశాలు కనిపించకపోవచ్చు. కానీ.. అందుకు కారణం మొత్తం అక్కడి ఎమ్మెల్యే లేదా అక్కడి పార్టీ ఇన్చార్జిమీదనే నెట్టేయడం సబబేనా అనేది ప్రశ్న. ఎమ్మెల్యేల మీద నియోజకవర్గాల్లో నెగటివ్ ఆదరణ ఉన్నమాట నిజమే కావచ్చు. కానీ, సూటిగా చెప్పాలంటే.. ఆ పరిస్థితి ఏర్పడడానికి ప్రధాన కారణం మాత్రం ప్రభుత్వమే అనేది సర్వత్రా వినిపిస్తున్న మాట.

ఎమ్మెల్యేలు ప్రజల్లో నేరుగా తమ గ్రాఫ్ పెంచుకోవడానికి వీలుగా ప్రభుత్వం ఈ నాలుగేళ్లలో ఏం సహకరించింది.. అనేది అందరికీ కలుగుతున్న సందేహం. ఎమ్మెల్యేల నిర్ణయాధికారం మేరకు నియోజకవర్గాల్లో ఖర్చు పెట్టడానికి ఈ నాలుగేళ్లలో విడుదల చేసిన నిధులు ఎంత? అంటే సరైన సమాధానం వినిపించదు. తమ చేతికి నిధులేమీ లేకుండా.. నియోజకవర్గంలో ప్రజలు తమను ఆశ్రయించే సమస్యలవిషయంలో వారు ఏమీ చేయలేనిస్థితిలో ప్రజాదరణ పెంచుకోమంటే ఎలా పెంచుకుంటారు. జగన్ సర్కారు నేరుగా జనం ఖాతాల్లోకి ప్రతి నెలా వేలకు వేల కోట్ల రూపాయలు బదిలీచేసేస్తూ ఉండవచ్చు గాక.. కానీ.. 'ఎమ్మెల్యే ద్వారా' ఏం జరుగుతున్నది గనుక.. ప్రజలు వారిని గుర్తుంచుకుని ఆదరించాలి? అనేది ప్రశ్న!



అలాంటి ప్రతికూల వాతావరణంలోనే మెజారిటీ ఎమ్మెల్యేల గ్రాఫ్ తేడా కొడుతోందని అర్థమవుతోంది. మరి ఇప్పుడు వారిని బలిపశువుల్ని చేస్తూ.. కొందరిని బరిలోంచి ఏరి పక్కనపెట్టేస్తూ మరికొందరిని.. అటు ఇటు మారుస్తూ ఉంటే అది సరైన పద్ధతి అని ఎలా అనిపించుకుంటుంది?

అభ్యర్థులను అటు ఇటు మార్చే విషయంలో వైఎస్సార్ కాంగ్రెస్ పెద్దలు తమ చర్యలను సమర్థించుకుంటున్న మాట ఒకే ఒక్కటి! ప్రత్యర్థి పార్టీలు కులాల ప్రాతిపదికగా ఒక్కటై సమరానికి వస్తున్నాయని.. ఆ నేపథ్యంలో కుల సమీకరణాల పరంగా మార్పు చేర్పులు తప్పవని మాత్రమే అంటున్నారు. కానీ ఇదొక్కటీ సరైన కారణంగా నిలబడదు. ఇంచుమించుగా యాభై చోట్ల అభ్యర్థులను మారుస్తామని పార్టీ అంటోంది. వారికి అర్థమవుతోందో లేదో గానీ.. ఏ రకమైన కారణాలు చెప్పుకున్నా సరే.. ప్రస్తుత వాతావరణంలో అన్ని సీట్లలో ఓడిపోయే అవకాశం ఉన్నదని పార్టీ భయపడుతున్నట్టు లెక్క! పార్టీలోని భయానికి ఇది సంకేతం!

పార్టీ గమనించాల్సిన అంశం మరొకటి ఉన్నది. గత ఎన్నికల్లో జగన్ టికెట్ ఇచ్చి ఒక వ్యక్తిని ఎమ్మెల్యే చేశారు. ఆ నియోజకవర్గ ప్రజలు అయిదేళ్లు గడుస్తుండగా ప్రస్తుతం ఆ ఎమ్మెల్యేను ఈసడించుకుంటున్నారు. అసమర్థుడిన గుర్తించేశారు. మరైతే.. అతడిని తీసుకువెళ్లి మరో చోట పోటీ చేయించినంత మాత్రాన ఏం జరుగుతుంది. ఆ మనిషి అక్కడి ప్రజలకు కొత్తవాడు గనుక.. అతని అసమర్థత గురించి తెలియక ఆ ప్రజలు జగన్ మోహం చూసి అతణ్ని మళ్లీ గెలిపించవచ్చు. కానీ మరో అయిదేళ్లలో మళ్లీ జనం అసహ్యించుకునేలా తయారవుతాడు కదా? అనేది ప్రశ్న.

ఒక చోట చెల్లని నాణెం, మరో చోట ఎలా చెల్లుతుంది- అనేది కోణంమైనా ఉండాలి! లేదా, వేరే సీటు ఇస్తున్నాం గనుక.. ప్రజలు గమనించరు.. ఆ రకంగా జనాన్ని బురిడీ కొట్టించేద్దాం అనే కుట్రకోణమైనా ఉండాలి. ఈ విషయంలో ప్రజలకు మరింత సమర్థంగా పార్టీ నాయకత్వం తమ వివరణ చెప్పగలగాలి.

బాలినేనే ఏదో తనకు తోచిన రీతిలో మంత్రిగా ఉన్నప్పుడు డబ్బులు తీసుకున్నాను తప్ప.. ఎమ్మెల్యేగా నియోజకవర్గంలో రూపాయైనా తీసుకోలేదు అన్నారే అనుకుందాం. నిజం చెప్పాలంటే ఆ వ్యాఖ్యకు దిద్దుబాటు చర్యలు చేపట్టాల్సిన అవసరం లేదు. కానీ.. పార్టీ పెద్దల్లో ఎవరు మార్గదర్శనం చేశారో గానీ.. ఆయనతో మరో సవరణ ప్రకటన చేయించారు. 'మంత్రిగా ఉన్నప్పుడు నేను డబ్బు తీసుకోలేదు.. పార్టీ ఫండ్ గా మాత్రమే తీసుకున్నా' అని ఆయన అన్నారు. దీంతో ఇంకా పెద్ద నష్టమే జరుగుతంది.

వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం లంచాలను పార్టీ ఫండ్ రూపంలో తీసుకుని.. పనులు చేసి పెడుతుంది అనే అభిప్రాయం ప్రజల్లోకి వెళ్లడం ప్రమాదం. మంత్రి ఒక వ్యక్తిగా బద్నాం అయ్యే మాటలు తొలుత చెప్పి, వాటిని దిద్దుకునే ప్రయత్నంలో పార్టీని, ముఖ్యమంత్రి జగన్ ను ఇరుకున పడేశారు. నియోజకవర్గాల్లో ముఠాకక్షలు రేగుతుండడం వైసీపీలో ఎంతోకాలంగా ఉంది. అధికారంలో ఉండే పార్టీలకు ఇది సహజం కాగా.. ఒకే సెగ్మెంట్లో అనేకమంది బలమైన నాయకులు ఉండే పార్టీలకు ఇలాంటి చికాకులు తప్పవు.

అయితే.. ఈ నాలుగున్నరేళ్లుగా.. ఇలాంటి అనేక వర్గపోరులు బయటపడుతున్నా సరే.. ముఖ్యమంత్రి జగన్ స్వయంగా ఎన్నింటి విషయంలో జోక్యం చేసుకున్నారు. ఎన్నిచోట్ల రాజీ కుదర్చడానికి స్వయంగా ప్రయత్నించారు.. అనే ప్రశ్న వేసుకుంటే వేళ్లమీద లెక్కపెట్టగల జవాబులే వస్తాయి. ఇన్నాళ్లూ ఆయన ఇలాంటి చికాకుల్ని పట్టించుకోలేదు. అన్నీ శృతిమించాయి. ఇప్పుడు అన్నీ పట్టించుకునే పనిలో పడ్డారు. కానీ.. ఇప్పటికే కొన్ని చేయి దాటిపోతున్నాయి కూడా. ఇలాంటి వ్యూహాలోపాలు మనకు అనేకం కనిపిస్తాయి.

అభ్యర్థులను విచ్చలవిడిగా మార్చేయడం అనేది నిజంగా పార్టీకి బలమే అవుతుందా? లేదా, ఉన్న బలహీనతను బయటపెడుతున్నదా? అనేది మీమాంస. ఎంపీలను ఎమ్మెల్యే బరిలోకి తీసుకురావడం ఒక మంచి ప్రయోగమే. అయితే ఏకపక్షంగా ఇవన్నీ సత్ఫలితాలే ఇస్తాయని అనలేం. ఎందుకంటే తాజాగా ముగిసిన తెలంగాణ ఎన్నికలను ఉదాహరణగా తీసుకుంటే.. కాంగ్రెస్ తరఫున బరిలోకి దిగిన ముగ్గురు ఎంపీలు రేవంత్, కోమటిరెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి విజయం సాధించారు. అదే సమయంలో బిజెపి తరఫున బరిలోకి దిగిన ముగ్గురు ఎంపీలు బండి సంజయ్, ధర్మపురి అర్వింద్, సోయం బాపూరావు పరాజయం పాలయ్యారు. కాబట్టి ఇది ఏకపక్షమైన ఫలితం ఇస్తుందని అనుకోలేం. కానీ.. జగన్ ఎంపీలు పలువురిని ఎమ్మెల్యే బరిలో మోహరించే వాతావరణం కనిపిస్తోంది.

ఆ సంగతి ఎలా ఉన్నా మంత్రులుగా చేస్తున్న వారిని, ఎమ్మెల్యేలుగా ఉన్నవారిని వారి సొంత నియోజకవర్గాల నుంచి పక్కకు ట్రాన్స్‌ఫర్ చేయడంపై భిన్నాభిప్రాయాలున్నాయి. వ్యూహకర్తల పేరుతో వస్తున్న సలహాల మీద గుడ్డిగా ఆధారపడుతున్నారా అనే భయాలు కూడా జగన్ అభిమానుల్లో ఉన్నాయి.

యాభైమందికి పైగా ఎమ్మెల్యేలపై వ్యతిరేకత ఉన్నదని భావిస్తే.. అది తగ్గేలా.. వారికి దన్నుగా నిలిచి వారిని ప్రజలకు చేరువ చేట్కసే పనులు చేయాలి. చేరువ చేయడం అంటే గడపగడపకు తిరగమని వెంటపడడం మాత్రమే కాదని తెలుసుకోవాలి. వారి ద్వారా నియోజకవర్గాల్లో పనులు జరిగే వాతావరణం కల్పించాలి. అలా కాకుండా.. వారిని పక్కన పెట్టి.. వారిలో అసంతృప్తిని పెంచితే.. ఎన్నికలు మరింతగా సమీపించే సమయానికి విపక్షాలు ఎడ్వాంటేజీగా మార్చుకునే ప్రమాదం కూడా ఉంటుంది. ఇలాంటి మార్పు చేర్పుల పట్ల జగన్ తన నిర్ణయాలను ఒకటికి పదిసార్లు పునస్సమీక్షించుకుని ముందుకు అడుగు వేస్తే పార్టీకి మేలు జరుగుతుంది.

# డిసెంబర్ 22న గుంటూరులో జరిగే పిడిఎస్ఓ

## - ఎన్ వై ఎస్ "రాష్ట్ర సదస్సు"ను విజయవంతం చేయండి!

సూర్య ఉదయం కర్నూలు.

గుంటూరులోని అరండల్ పేట వైన్స్ డీలర్స్అసోసియేషన్ కళ్యాణ మండపంలో డిసెంబర్ 22న పిడిఎస్ఓ - ఎన్ వై ఎస్ ఆధ్వర్యంలో "విద్యా, ఉపాధి రంగాల సంక్షోభం - పాలకుల విధానాలు - విద్యార్థి యువజనుల కర్తవ్యాలు" అంశంపైజరిగే "రాష్ట్ర సదస్సు"నువిజయవంతం చేయాలని కోరుతూ కర్నూల్ లో డాక్టర్ కాలనీలో హాస్టల్ నందు పోస్టర్లను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిడిఎస్ఓ జిల్లా కన్వీనర్ తిరుమలేష్ కో కన్వీనర్ తేజ మాట్లాడుతూ..... "విద్యను ఒక సరుకుగా మార్చి ప్రయివేట్,కార్పొరేట్,సామ్రాజ్యవాద శక్తులకు పాదాక్రాంతం చేసి, వారికనుకూలమైన విద్యా విధానాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్నాయి. దేశంలో భ్రష్టు పట్టిన విద్యా వ్యవస్థ కారణంగా దేశ అభివృద్ధి ఎప్పుడో ఆగిపోయి, రోజు రోజుకి దిగజారిపోతుంది. కనుక విద్యా కార్పోరేటీకరణ, కాషాయికరణకు వ్యతిరేకంగా పోరాడాలి.అందరికీ విద్యా హక్కును సాధించుకోవాలి. అంతేకాక నిరుద్యోగాన్ని పెంచి పోషిస్తూ, యువత శ్రమను కారు చౌకగా దోపిడీ చేస్తున్న సామ్రాజ్యవాద, బహుళ జాతి కంపెనీలను,వారి తొత్తులుగా వ్యవహరిస్తూ,వాటి అనుకూల విధానాలను చేపడుతున్న పాలకుల విధానాలను వ్యతిరేకించాలి. అందుకోసం విద్యార్థి, యువతరం కలిసి సంఘటితంగా మన హక్కులకై పోరాటాలు సాగించి,తద్వారా మన సమస్యలను పరిష్కరించుకోవాల్సిన అవసరం ఉంది.ఈ నేపథ్యంలో "విద్యా, ఉపాధి రంగాల్లోని సంక్షోభం - పాలకుల విధానాలు - విద్యార్థి,యువజనుల కర్తవ్యాలు" అనే అంశంపై పిడిఎస్ఓ - ఎన్‌వైయస్ సంస్థలుగా రాష్ట్ర సదస్సును డిసెంబర్ 22 గుంటూరులో నిర్వహిస్తున్నాం. దీని విద్యార్థులు మేధావులు ప్రజాతంత్ర వాదులు విజయవంతం చేయవలసిందిగా కోరుతున్నాం" ఈ కార్యక్రమంలో శేఖర్ ప్రవీణ్ నవీన్ వెంకటేష్ విష్ణు రామాంజనేయులు రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

